**జ్యోతి కథల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 116 పొందిన కథ!**

# ఐలక్కయు

**జి.సి.జోషి**

ప్రేమకి వయస్సుతో నిమిత్తం లేదనే సంగతి వింతైన విషయమేమీ కాదు. శకుంతల ప్రేమలో పడేనాటికి దుష్యంతుడికినలభై దాటాయని అంటారు. అయితే ప్రేమకి, రూపానికి కూడా ఎటువంటి సంబంధమూ లేదంటే మాత్రం నా కెందుకో ఒప్పుకోబుద్ధికాదు. ప్రేమ గుడ్డిదనే నానుడిని నేనంగీకరించను. మనిషిని చూడగానే మనకి కనిపించేది బాహ్యస్వరూపమేగాని వ్యక్తి గుణగణాలు, తెలివితేటలు, వెన్నలాంటి మనసు ఇత్యాదులు కావుకదా. ఏ ప్రేమ చరిత్ర తీసుకున్నా ఎవరూ అందవికారిని ప్రేమించినట్టు దాఖలా లేదు. అలా అని వేదమూర్తిని కురూపిగా అంచనా వేయడం కూడా అన్యాయమే.

నలభై యేళ్ళకే బాగా పల్చబడిన తల వెంట్రుకలు, పీలగా లోతుకు పీక్కుపోయిన దవడలు, కొంచెం విశాలమైన నుదురే అయినా అక్కడక్కడ కనిపించీ, కనిపించనట్టుండే స్ఫోటకం మచ్చలు, కళ్ళకింది మడతలు, ఆ మడతల్లో దాగిన చీకటి వలయాలు, వాటికింద కదలాడే చిరునీడలు, పైకి పొడుచుకువచ్చినట్లుండే మెడకింది ఎముకలు-వేదమూర్తిని చూసినవాళ్ళకి వెంటనే అతనిపట్ల సుహృద్భావం కలగకపోవటానికి కారణం అతని ఈ బిలో ఏవరేజ్ ఆకారమే తప్ప మరోటికాదు.

ఎవరితోటీ ఎక్కువగా మాట్లాడే స్వభావం కాదు వేదమూర్తిది. అతనికీ నాకూ మంచి స్నేహం కుదరటానికి కారణం మా అభిరుచులు. ఒకవిధంగా చూస్తే నాదృష్టిలో వేదమూర్తి ఒక ఇంటలెక్చువల్ గా కూడా కనిపిస్తాడు. ఆంత్రోపాలజీ దగ్గర్నుంచి ఆంటోనియోనీ సినిమాలదాకా, చీనా రాజకీయాల నుంచి చిన్నపిల్లల పెంపకంవరకూ ఏవిషయం మీదనైనా చర్చించగల పరిజ్ఞానం కలవాడు వేదమూర్తి. తరచుగా పత్రికలకు కథలూ, వ్యాసాలూకూడా రాస్తూవుంటాడు. నాకూ సాహిత్యంమీద కాస్తో కూస్తో ఆసక్తి వుండటం చేత అతనితో బాగా స్నేహం కుదిరింది. అయితే తన వ్యక్తిగతమైన విషయాలగురించి మాత్రం ఎప్పుడూ వేదమూర్తి నాతో చెప్పింది లేదు. సభ్యత కాదని చాలాకాలందాకా నేనూ అతని పర్సనల్ విషయాలగురించి అడగనూలేదు. నలభై యేళ్ళు కావస్తున్నా అతనింకా వంటరివాడనీ, శ్రీకాకుళం అవతల ఎక్కడో అతని దూరపుబంధువులు వుంటున్నారనీ మాత్రమే తెలుసు నాకు. ఒకసారి మాత్రం చొరవచేసి అడిగాను! "ఇంకా పెళ్ళి చేసుకోలేదు ఎందు"కని? వేదమూర్తి కాసేపు మౌనంగా వున్నాడు. తరువాత చిన్నగా నవ్వి అన్నాడు.

"తనలో లేనిదాన్ని ఇతరుల్లో చూసి ఈర్ష పడతారు కొందరు. ఆరాధిస్తారు మరికొందరు. నేను ఈ రెండోతెగకి చెందినవాణ్ణి. సౌందర్యాన్ని పిచ్చిగా ఆరాధిస్తాను"

కొంత అర్థమైనట్టు అనిపించినా అతను చెప్పింది చాలా భాగం అర్థం కాలేదు నాకు.

"దూరంగా వుండి ఆరాధిస్తానే గాని సమీపించి అందుకోవాలనుకోలే దెన్నడూ"

"ఎందుకని?" అడిగాను.

"పొందలేను గనుక"


వేదమూర్తి కాంప్లెక్సేమిటో నాకిప్పుడు బోధపడింది. తను అందంగా లేడు. తను కోరుకునే అందమైన తోడు తనకి లభించదు.

ఆ తరువాత ఆ విషయం గురించి మరి సంభాషణ సాగలేదు—

"నేను యామినిని ప్రేమిస్తున్నాను" అన్నాడు ఒక రోజు వేదమూర్తి ఆఫీసర్స్ కాంటీనులో కూర్చుని.

నేను టీ కలుపుతూ అదిరిపడ్డాను. యామినికి నిండా పాతికేళ్ళు కూడా వుండవు. ఆర్నెల్ల కిందటే మా బాంకిలో జూనియర్ ఆఫీసర్ గా చేరింది. పదిహేనేళ్ల సర్వీసు






తరువాత స్టాఫ్ ఆఫీసరుగా ప్రమోట్ అయిన వాడు వేదమూర్తి.

మొదటిసారి ఆఫీసర్స్ కాంటీన్‌లో యామినిని చూసినప్పుడు చాలా అందమైన

## రచయిత పరిచయం



పుట్టింది నెల్లూరులో, 38 ఏళ్ళ కిందట. పెరిగిందీ, పెరుగుతున్నదీ మద్రాసులో. ఇరవై యేళ్ళ నించీ కధలు రాస్తున్నాను. సుమారు 80కి పైగా వివిధ పత్రికల్లో నా రచనలు ప్రచురించబడ్డాయి.

వివాహం : అయింది. ఆవిడపేరు మల్లీశ్వరి.

సంతానం : ప్రభుత్వ పరిమితికి రెండింతలు. ఒక అబ్బాయి, ముగ్గురమ్మాయిలు. (నా కధలు వీళ్ళు చదవలేకపోతున్నారనే చింత. వీళ్ళకి తెలుగు రాదు.)

ఉద్యోగం : ఉంది. రిజర్వ్ బ్యాంకులో.

అభిరుచులు : మంచి సినిమాలు, మంచి సాహిత్యం, మంచి స్నేహితులు.

ఆశ : కాళీపట్నంలా, బీనాదేవిలా, రావిశాస్త్రిలా రాయాలని.

నిరాశ : వాళ్ళకున్న జీవితానుభవం నాకు లేదని, వాళ్ళలా రాయలేకపోతున్నానని.

—జి. సి. జీవి.

అమ్మాయి అని అనిపించింది నాకు. నిజానికి ఈ పదేళ్ల సర్వీసులో అంత అందమైన అమ్మాయిని చూట్టం అదే ప్రథమం.

ఉడీ అలెన్ సినిమాల్ని గురించి మాట్లాడుతూన్న వేదమూర్తి చటుక్కున మాట్లాట్టం మానేసేడు. అతని చూపుల దిక్కుకి దృష్టి సారించాను. తన బాచి ప్రొబేషనరీ ఆఫీసర్స్‌తో అప్పుడే కాంటీనులోకి ప్రవేశిస్తోంది యామిని. మంత్ర బద్ధునిలా కన్ను ఆర్పకుండా ఆమె కేసి చూస్తున్నాడు వేదమూర్తి. యామిని మమ్మల్ని దాటుకుని వెళ్ళి చివరి టేబిల్ ముందు కూర్చుంది. "ఉడీ అలెన్‌ని గురించి ఏదో చెపుతున్నావ"ని అడిగాను అతన్ని ప్రస్తుతంలోకి మళ్లిస్తూ. ఉలిక్కిపడ్డట్టయినాడు వేదమూర్తి.

"ఆc... 'లవ్ అండ్ డెత్' చూశావా నువ్వు?" అడిగాడు.

"లేదు."

"అయితే అలెన్‌ని గురించి చెప్పి లాభం లేదు. ముందు ఆ సినిమా చూసిరా" అని సిగరెట్ వెలిగించి "వెళ్దామా" అంటూ లేచాడు. వేదమూర్తి. కుర్చీలోంచి లేస్తూ యామిని వేపు వో సారి చూశాను. నవ్వుతూ తన ఫ్రెండ్స్‌తో ఏదో మాట్లాడేస్తూ టీ కలుపుతోంది యామిని-దాదాపు ప్రతిరోజూ కాంటీన్‌లో యామిని ప్రత్యక్షమయ్యేది. సరిగ్గా






# ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!

బోర్న్‌విటా తీసుకోండి...మనస్సులో వుల్లాసం మరియు ముఖములో సంతోషపు వెలుగులు నింపుకోండి. మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్ విటాలో కోకో, మాల్ట్, పాలు, పంచదార లాంటి పదార్థాలు సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారు చేసింది 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీ వారు.




క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

తక్కువ ధరగల రీఫిల్ ప్యాక్‌లలో కూడా దొరుకుతుంది.
OBM/5532 TL

మేము కాంటీన్‌కి వెళ్లే వేళకి అక్కడ టీ చప్పరిస్తూనో, అప్పుడే లోపలికి ప్రవేశిస్తూనో కనిపించేది. టీ తీసుకుంటున్నంతసేపూ అప్పు డప్పుడూ వేదమూర్తి ఆమెని కన్నార్పకుండా చూస్తూనే వుండేవాడు.

ఒకటి రెండుసార్లు యామిని చిత్రంగా అతనికేసి చూసి, చూపులు మరల్చుకోవటం కూడా గమనించాను నేను.

ఆ రోజు...

నేను టీ డికాక్షన్ కప్పులోకి వంపుకుని పాలు కలుపుతున్నాను. అప్పుడే తన్తోట్రైనీ అయిన వేదవల్లితో ప్రవేశించింది యామిని. పసుపురంగు షిరిన్ చీర అదేరంగు జాకెట్టులో పసిడిబొమ్మలా మెరిసిపోతూవుంది. కాంటీను లోని అన్ని కుర్చీలూ దాదాపు నిండిపోయి వున్నాయి. వాళ్ళు మా టేబిల్ దగ్గరికే రావాల్సి వచ్చింది. ఎదురెదురుగా వున్న కుర్చీల్లో నా పక్కన వేదవల్లి, వేదమూర్తిపక్కన యామిని కూర్చున్నారు.

దేవీప్రసాద్ ఛటోపాధ్యాయ రాసిన "వాటీస్ లివింగ్ అండ్ వాటీస్ డెడ్ యిన్ ఇండియన్ ఫిలాసఫీ" పుస్తకం గురించి చెపు తూన్న వేదమూర్తి చటుక్కున ఆగిపోయి ఒకసారి యామినికేసి చూశాడు. అదే లోతైన చిక్కని చూపు! మెరుపులా ఆమెకూడా అతనికేసి ఒకసారి చూపు విసిరి వేదవల్లితో ఏదో మాటలు కలిపింది. వేదమూర్తి నా ముందున్న ట్రేని ముందుకు లాక్కుని అల వాటుకు భిన్నంగా తనే టీ కలపటం ప్రారం భించాడు మౌనంగా. "దేవీప్రసాద్ గురించి ఏదో చెపుతూ మధ్యలో ఆపేశావు" అంటూ గుర్తుచేశాను అతని మౌనాన్ని భరించలేక.

"అతనిదే, 'లోకాయత' చదివేవా?" అడి గాడు వేదమూర్తి,

"లేదు."

"అది చదవందే అతని ఇండియన్ ఫిలాసఫీ ఎనాలిసిస్ అర్థం కాదు" అంటూ అక్కడితో ఆ సంభాషణ తుంచేశాడు వేదమూర్తి.

వేదవల్లి వేదమూర్తికేసి చూసింది. అంతకు ముందు అతని సెక్షన్‌లో ట్రైనింగ్ అయింది గనుక కొంత పరిచయం వుంది ఆమెకి.

టీ ట్రేలోంచి చటుక్కున తలెత్తి "ఇంకా బాంకింగ్ డిపార్టుమెంటులోనే వుంటున్నారా?" అని అడిగాడు వేదమూర్తి ఆమెని.

"అవును... మీరు?" అంది వేదవల్లి.

"అదే... ది సేమ్ పబ్లిక్ డెట్" చెప్పాడు వేదమూర్తి.

"ఏ సెక్షన్?" అడిగింది వేదవల్లి.

"ఇప్పుడు న్యూలోన్స్‌లో వుంటున్నాను"

"వర్కు హెవీగా వుంటుందనుకుంటాను?"

"కొంచెం హెవీగానే వుంది" అనేసి చటు క్కున యామినికేసి తిరిగి "వేరార్ యు బీయిగ్ ట్రైన్డ్ నౌ" అన్నాడు వేదమూర్తి. ఆ ప్రశ్నకు యామినితోబాటు నేనుకూడా విస్తుపోయాను. మౌనంగా టీ చప్పరిస్తోన్న యామిని తలెత్తి అతనికేసి చిత్రంగా చూసింది ఒక్క క్షణం. ఆ తరువాత చెప్పింది "ఎక్స్చేంజ్ కంట్రోల్" వేదమూర్తి ముఖంతో ఏదో పెద్ద రిలీఫ్ ఫీల్ కావటం గమనించాను. ఆ తరువాత కాసేపు డిపార్ట్ మెంటల్ ట్రైనింగు పూర్తయిన తరువాత ఏ సెంటర్‌లో పోస్టింగయ్యేది మొదలైన ప్రశ్నల రూపంలో యామినితో మాటలు కలిపాడు వేదమూర్తి.


ఆ సాయంత్రం నన్ను 'మూన్'కి తీసి కెళ్లాడు. పర్మిట్ రూంలో కూర్చున్నాము. రెండు ప్రీమియర్ బీర్‌లు మా ముందుంచి ఓపెన్ చేసి వెళ్లాడు బేరర్.

"ఇన్నేళ్ళ సాహచర్యంలో చొరవచేసి నీవై ఒక అమ్మాయితో అందునా యామిని లాంటి అమ్మాయితో, ధైర్యంగా మాట్లాడటం ఈ రోజే చూశాను. కంగ్రాట్స్ వేదమూర్తీ" అన్నాను బీర్‌ని గ్లాసులోకి వంపుతూ.

"థాంక్స్" అని చిన్నగా నవ్వేడు వేద మూర్తి. కొద్ది నిమిషాలు మౌనంగా బీరు చప్ప








రిస్తూ కూర్చున్నాం ఇద్దరం.

"నేను ఆ అమ్మాయిని ఆరాధిస్తున్నాను. ఐ సింప్లీ అడ్మైర్ హర్" అన్నాడు వేద మూర్తి సిగరెట్ వెలిగించి.

ఎవరిని వుద్దేశించి ఆ మాటలంటున్నాడో అడగాల్సిన అవసరం లేకపోయింది నాకు. "అంటే నువ్వు యామినిని ప్రేమిస్తున్నా నంటావా?" అన్నాను నేను కొంచెం ఎగతాళిగా.

"నాన్‌సెన్స్! ప్రేమకీ, ఆరాధనకీ చాలా తేడా మిస్టర్ గౌతమ్. నీకు తెలీదేమో". "చెబితే తెలుసుకుంటాను" కొంచెం వ్యంగ్యం ధ్వనించేలా అన్నాను.

"అందంగా వుండే దేన్నయినా ఆరాధించ వచ్చు, ఆ తృష్ణ వుండాలేగాని. అందమైన మనుషులు, గలగలపారే సెలయేరు, పచ్చని బయళ్లు, పచ్చని లోయలు, రంగులసూర్యాస్త మయాలు, గోదావరి ఇసుక తిన్నెలు, వెన్నెల నురగలు, అజంతా శిల్పాలు, ఇవన్నీ ఆరా ధించ తగినవే. ప్రేమించటానికీ ఆరాధనకూ చాలా తేడా వుంది. ప్రేమించటంలో పొందా లనే కోరిక ఇమిడి వుంటుంది. వెన్నెలనీ చంద మామనీ చూసి ఆరాధించగలం. పొందా లనుకోము" అని గ్లాసులో మిగిలిన బీర్‌ని ఒక్క గుక్కలో ఖాళీ చేసి లేచాడు వేద మూర్తి—

వేదమూర్తిలో క్రమంగా మార్పు రావటం గమనించాను. పదిహేను రోజులకోసారైనా గడ్డం గీసుకోని అతను రోజు మార్చి రోజు షేవ్ చేసుకుని వస్తున్నాడు. మామూలు కన్న సిగరెట్ల సంఖ్య పెరిగింది: ఇప్పుడు వేద మూర్తి ఎదురు పడినప్పుడల్లా 'హలో' అని చిరునవ్వుతో పలకరిస్తోంది యామిని. పీలగా వుండే అతని మొఖంలో ఏదో కళ తళుక్కు మని మెరిసేది ఆ క్షణంలో. మధ్య మధ్య అతని చూపుల్లో చూపులు కలుపుతోంది యామిని. ఇలా ఎన్నో రోజులు గడవక ముందే ఒక రోజు అన్నాడు వేదమూర్తి:

"నేను యామినిని ప్రేమిస్తున్నాను."

ఒక్క క్షణం అదిరిపడ్డ నేను చాలా సేపటి దాకా ఏమీ మాట్లాడలేదు. కాంటీన్ దాదాపు ఖాళీ అయిపోయేదాకా కూర్చుండి పోయాము. దూరంగా వున్న టేబిల్ దగ్గర మాత్రం ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు టీ తీసుకుంటు న్నారు మౌనంగా.

"నీవు భావుకుడివే కావచ్చు. నీలో రొమాంటిక్ టెంపరమెంట్ పాలు అమితంగానే వుండొచ్చు. అయినా ఇటువంటి విషయాల్లో మరీ ఇంత భావుకత్వం తగదు మూర్తీ, తరువాత చాలా బాధపడాల్సి వస్తుంది" అన్నాను చిన్నగా.

మొదటిసారి నన్ను అదోరకంగా చూశాడు వేదమూర్తి. బహుశా నేనలా నిర్మొహమాటంగా అంటానని అతనూహించి వుండడు.

"ఇంతకీ ఆమెకూడా నిన్ను ప్రేమిస్తోందా?" అడిగాను.

"అనే అనుకుంటున్నాను. అయినా ఇదమిద్ధంగా ఇప్పుడప్పుడే చెప్పలేను" అన్నాడు వేదమూర్తి.

"అసంభవం. యామిని నిన్నెన్నటికీ ప్రేమించదు. ప్రేమించలేదు. ప్రేమకి కళ్లున్నాయి" ఎలా అనగలిగానో అంత ఆవేశంగా. బహుశా నా అంతర్యంలో ఏమూలో పొంచివున్న అసూయ కావొచ్చు.

"సరే, నువ్వే చూస్తావుగా ఒకరోజు" అని లేచాడు వేదమూర్తి.

ఆ తరువాత కొన్నాళ్లు నన్ను పిలవకుండానే ఒంటరిగా కాంటీన్‌కి వెళ్ళేవాడు వేదమూర్తి.

ఒకటిరెండుసార్లు కాంటీన్‌లో అందరూ వెళ్ళిపోయేదాకా వేదమూర్తీ, యామినీ మాట్లాడుతూ కూర్చోవటం చూశాను. మరో విశేషం, యామినికూడా ఇప్పుడు ఒంటరిగానే వస్తోంది కాంటీన్‌కి.

ఆరోజు సాయంత్రం "బ్లూ డైమండ్"లో నా ముందువరుసలో కూర్చున్న వాళ్ళని చూసి నా కళ్లు బైర్లు కమ్మినట్లయింది. యామిని చేయి వేదమూర్తి చేతుల్లో వుంది. ఎంచేతో అక్కడ వుండాలనిపించక సినిమా మధ్యలోనే బయటికొచ్చేశాను.

వేదమూర్తికీ నాకూ నడుమ పైకి లేచే పల్చని గోడ నాకు భరింపరాని అడ్డుగా తోచింది. దాన్ని పడగొట్టాలని తీర్మానించుకున్నాను. అందుకే ఒకరోజు సాయంత్రం అతణ్ణి బస్టాండులో కల్సుకున్నాను.

"సారీ మూర్తీ! ప్రేమ గుడ్డిది కాదన్నాను కాని అన్ని కళ్ళూ ఒకే దృశ్యాన్ని ఒకేలా చూడాలనే నియమం లేదన్న సంగతి ఆలోచించలేదు అప్పుడు. అందుకే "లైలా అందాన్ని మజ్నూ కళ్ళతో చూడు" అనే నానుడి పుట్టివుంటుంది. ఇప్పుడు నమ్ముతున్నాను. యామినీ ఈజ్ ఇన్ లవ్ విత్ యు. విష్ యు ఆల్ ది బెస్ట్" అంటూ స్నేహంగా అతని చేతిని నొక్కాను.

మళ్లీ మామూలు స్నేహం కలిసింది మా మధ్య. యామినికి నన్ను పరిచయం చేశాడు వేదమూర్తి. ఇప్పుడు ముగ్గురం కలిసే కాంటీన్‌కి వెడుతున్నాం. ఆ రోజు రెండు జళ్లు వేసుకొచ్చింది యామిని-అచ్చం కాలేజీ అమ్మాయిలా వుంది. ఈ అమ్మాయి ఆఫీసర్ కాబోతోంది అంటే నమ్మశక్యం కానట్టుగా వుంది. ఈ పసితనం, ఇంత లేత యవ్వనం, నలభై యేళ్ల, కళ్లు లోతుకుపోయిన వేదమూర్తితో అంత చనువుగా, అంత ఫ్రీగా మెరిసే కళ్ళతో, ముత్తువెదజల్లుతూ మాట్లాడే ఆ దృశ్యం నాకెందుకో అత్యంత అసహజంగా విభిన్న ప్రకృతులు కలిసి ఢీకొనబోతున్నట్లుగా ధ్వనించింది. అయితే ఇది కూడా కేవలం నా భ్రమ కావచ్చు. నాలో మొలకెత్తే ఈర్ష్యా బీజపు సూచనల తాలూకు నీడలు కావచ్చు.

మొదటి సారిగా యామినితో తనకి చనువేర్పడింది సిటీ బస్సులోనట. వేదమూర్తి ఆ సాయంత్రం సినిమాకి వెళుతున్నాడు. అదే





బస్సులో యామిని కూడా వుంది. మగవాళ్ళ సీట్లన్నీ నిండిపోయి వున్నాయి. ఆడవాళ్ళ వరసలో కిటికీ పక్కన కూర్చుంది యామిని ఆమె పక్క సీటు ఖాళీగా వుంది. ఆమెకు దగ్గరగా నిలబడి 'హలో' అని పల్కరించాడు వేదమూర్తి.

"హలో! హౌ ఫార్?" అని అంది యామిని అందంగా నవ్వుతూ.

"సినిమాకి" అని చెప్పి "ఇఫ్ యూ డోన్ట్ మైండ్" అంటూ ఖాళీ సీటు కేసి చూశాడు వేదమూర్తి. "ఫరవా లేదు కూర్చోండి" అంటూ కొంచెం సర్దుకుని అతనికి చోటిచ్చింది యామిని.

ఆ మాటా ఈ మాటా కలిపాడు వేదమూర్తి. ఆమె గురించి అడిగాడు. అతన్ని గురించి కొన్ని వివరాలడిగింది యామిని.

"ఐసీ! అలాగా? ఐ డోంట్నో సో ఫార్. రెగ్యులర్‌గా రాస్తూ వుంటారా! ఏయే పత్రికలకి?" అంటూ తన ఆశ్చర్యాన్నీ, కుతూహలాన్నీ వ్యక్త పరిచింది.

దావర్స్ కాలేజీలో సి.ఎ.ఐ.ఐ.బి క్లాసులకి హాజరవటానికి వెళుతోంది బస్సులో. ఎల్.ఐ.సి. స్టాపులో దిగారు ఇద్దరూ.

"మీరూ రాకూడదూ నాతో సినిమాకి. సరదాగా వుంటుంది" చాలా మామూలుగా అడగ గలిగాడు మూర్తి.

"ఏ సినిమా?"

"జూలియా"

"గుడ్ మూవీ?"

"వెరీ గుడ్ మూవీ"

"అయితే పదండి" అంటూ అతని వెంట నడిచింది యామిని.

యామిని కేరళలో చదువుకుంది. పాల్ ఘాట్ సొంత వూరు. తల్లి చిన్నప్పుడే ఎవరితోనో లేచిపోయింది. తండ్రి మలేషియా వెళ్లి మళ్లీ రాలేదు. ఎప్పుడైనా డబ్బులు మాత్రం పంపుతూ వుంటాడు. పిన్ని, బాబాయిల దగ్గరే పెరిగింది యామిని. ఈ వివరాలన్నీ చాలా మామూలుగా, ఏవిధమైన సంకోచాలూలేకుండా చెప్పింది. అలా మొదలైంది వాళ్లిద్దరి మధ్య చనువు.

వేదమూర్తి తనకి తెలిసిన వన్నీ ఆమెకి చెప్పేవాడు. చాలా ఆసక్తిగా కళ్ళింతలు చేసుకుని ఓపిగ్గా వినేది యామిని.

"చూడండి. ఎంతసేపూ యీ మోడర్న్ ఫిక్షన్ చదువుతూ కూర్చుంటే లాభం లేదు. క్లాసిక్సు చదవటం అలవాటు చేసుకోవాలిమీరు. క్లాసిక్సులో టచ్ చెయ్యని జీవిత చిత్రణ, మానసిక విశ్లేషణ, సంఘర్షణ యీ మోడరన్ ఫిక్షన్‌లో కనిపించదు మీకు" అని టాల్‌స్టాయ్, డాస్టోవిస్కీ, స్టెండర్‌ల నవల లిచ్చి చదవమనే వాడు.

"మొదట్లో మీ పేరు విన్నప్పుడు చాలా చిత్రంగా ఫీలయ్యాను" అన్నాడొకరోజు.

"ఎందుకని?" అడిగింది యామిని ముద్దుగా.

"యామిని అంటే చీకటి కదా అర్థం. మీ శరీరం మీదగాని, ముఖంలోగాని ఎంత వెదికినా 'యామిని' కనిపించదు. పైగా వింత కాంతులీనుతూ మెరిసి పోతూవుంటారు మీరు" అన్నాడు మూర్తి.

"థాంక్యూ" అంది తృప్తిగానవ్వి యామిని.

"మీరుకాదు. థాంక్యూ చెప్పాల్సింది నేను" అన్నాడు వేదమూర్తి.

"అదేమిటి మళ్ళీ!" చోద్యంగా కళ్ళు పైకెత్తి నవ్వింది.

"ఎంచేతనంటే మీరింత అందంగా వున్నందుకు. మీవి స్టన్నింగ్లీ బ్యూటిఫుల్ ఫేర్ ఆఫ్ ఐస్ అయినందుకు. మిమ్మల్ని పొగిడే అవకాశం నాక్కలిగినందుకు."

"యూ సిల్లీ" అంటూ అతని చేతిని మెత్తగా గిల్లింది యామిని.

ఇవన్నీ వేదమూర్తి ఎప్పటికప్పుడు నాతో చెపుతూవుంటే నాలో ఏమూలో సందేహం తొంగిచూసేది. వేదమూర్తి వూహాలోకంలో విహరిస్తూ తనచుట్టూ భ్రమల తెరలను అల్లుకోవటంలేదుకదా అని అనిపించేది నాకు అప్ప





A quality product of **Tungabhadra Industries Ltd.** Kurnool.

వప్పుడూ. కాని ఎంత భావుకుడైనా అతను ఆ స్థితికి రాడనే నమ్మకంకూడా వుంది. పైగా యామిని అతనితో ఎంతో చనువుగా మాట్లాడటం ఆఫీసులో చూస్తూనే వున్నానాయె.

యామినికి ట్రైనింగు పూర్తి కావస్తోంది. తనకి మద్రాసులోనే పోస్టింగు రావచ్చని చెప్పింది ఒకరోజు వేదమూర్తితో. వేదమూర్తి కళ్ళు జిగేలుమనటం స్పష్టంగా కనిపించింది నాకా క్షణంలో.

చెల్లికి ఒంట్లో బావుండటంలేదని వుత్తరం వస్తే వారంరోజులు సెలవుపెట్టి బయలుదేరాను.

"నువ్వు తిరిగొచ్చేసరికి యామిని నా జీవిత భాగస్వామిని అయిపోయిందంటే ఆశ్చర్యపడతేం" అని నవ్వుతూ సాగనంపాడు వేదమూర్తి నన్ను రైలెక్కిస్తూ.

"బెస్టాఫ్ లక్. యూ ఆర్ రియల్లీ గ్రేట్ వేదమూర్తీ" అంటూ అతని భుజం తట్టి రైలెక్కాను.

వారంరోజుల తరువాత తిరిగొచ్చిన నేను ఆఫీసులో పిడుగులాంటి ఆవార్త విని అదిరిపడ్డాను.

కొద్దినిముషాలు నా గుండెలు అమితవేగంతో స్పందించి అల్లాల్లాడిపోయినయ్.

అ క్రితంరోజు రాత్రి వేదమూర్తి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు!

నా మస్తిష్కపు టంచులమీద భయంకరంగా మెరిసింది యామిని. ఆమె కోసం పిచ్చివాడిలా పరిగెడుతూ ఆఫీసంతా కలయ తిరిగాను.

ఆమె ఆ రోజు ఆఫీసుకి రాలేదని తెలిసింది.

ఆ మధ్యాహ్నం పోస్టులో నాకో పొడవాటి కవర్ అందింది. పైన ఫ్రం అడ్రస్ కూడా లేదు. వణికే చేతులతో ఆతృతగా కవరు తెరిచాను. రెండు పెద్ద వుత్తరాలు విడివిడిగా;

"డియర్ గౌతమ్!

మరి కాసేపటికి నా గది చూరునుంచి వూయ్యాలలూగబోతున్నాను. భయపడకు ఇప్పుడు నన్నెవ్వరూ ఆపలేరు. నీవీ వుత్తరం చదివే వేళకి నాకు పోస్టు మార్టం పూర్తయిపోయి నా శరీరం హాస్పిటల్ లాబ్‌లో యాసిడ్‌లో భద్ర పరచబడి వుంటుంది. నీకు తెలుసు నాకు అంత్యక్రియలు జరిపేవాళ్ళు కూడా ఎవరూ లేరని. అందుకే నా తరువాత 'నేను' వైద్య విద్యార్థులకైనా వుపయోగపడాలని నా శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేశాను. గుర్తుందా? ప్రేమకి కళ్ళున్నాయి అనే వాడివి నువ్వు. నువ్వే గెలిచావు గౌతమ్! నేను ఓడిపోయాను. ఘోరంగా ఓడిపోయాను. అంత మాత్రానికే ఇంత ఘోరం తలపెట్టాలా అని అడుగుతావు నువ్వు. కాని అదంతే. కొండలు మీద పడుతున్నా కదలని కొందరు చిగురుటాకు తాకిడికి చలించిపోతారు.

— వేదమూర్తి

రెండో వుత్తరం విప్పాను. వేళ్ళు సరిగ్గా పట్టుకోలేకపోతున్నాయి వుత్తరాన్ని.

ఇంగ్లీషులో రాసి వుంది.

"వేదమూర్తి గారికి —

మీతో ఎలా చెప్పాలో తెలీక ఈ వుత్తరం రాస్తున్నాను. మొదటి చూపులోనే నాకెందుకో మీరు చాలా చిత్రంగా కనిపించారు. అతి త్వరలో మీరు నా మీద పెంచుకున్న ఆరాధనా భావాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. ఆ రోజు ధైర్యం చేసి కాంటీనులో మొదటిసారిగా మీరు నన్ను పలకరించినప్పుడు నాకు ఆశ్చర్యంతోబాటు ఒకరకమైన సంతోషం కూడా కలిగింది. నేను చాలా అందంగా వుంటానని నాకు తెలుసు. మరీ అంత అందంగా వుండటం చేతనేనేమో చాలా మందికి నాతో మాట్లాడాలనీ, పరిచయం చేసుకోవాలనీ వున్నా ధైర్యంచేసి ముందుకు రాలేక పోయేవారు. నాతో స్నేహం చేయాలని కోరి వచ్చినవాళ్ళని నేనెన్నడూ తిరస్కరించింది లేదు. కానీ మీ విషయంలో మాత్రం నాకో చిత్రమైన భావన కలిగింది. అదే మీ పట్ల ఒక విధమైన 'జాలి'. ఎందుకో తెలీదు. మీరు నాతో మాట్లాడాలని ఎన్నోసార్లు ప్రయ



1980 లో సూపర్ హిట్ సినిమా!
1981 లో టాప్ సెల్లింగ్ నవల!!
యండమూరి వీరేంద్రనాథ్
తులసిదళం రు.20/-
యుగాంతం రు.10/-
రాధ-కుంతి రు.10/-
• అసలు ధరకే మీ దగ్గరి బుక్ స్టాల్స్‌లో లభించును.

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్డు, విజయవాడ-2

పాఠకుల సౌకర్యార్థం
"తులసిదళం"
సినిమా క్విజ్ పోటీ గడువు 15-3-81 వరకు పొడిగించబడింది.

# ఆత్మయొక్క విలువ ఎంత?

చాలా కాలము వెనుక ఒక బాటసారి చారిత్రాత్మకమైన రోమ్ పట్టణాన్ని దర్శించటం జరిగింది. రోమ్ చాలా ప్రాచీన పట్టణము. ప్రసిద్ధి చెందిన యీ పట్టణములో గుప్తపరచబడిన ధనమేదైన దొరుకుతుందేమోనని ఆశతో ఆ పధికుడు, సాధారణంగా అందరు పయనించే మార్గమువదలి, ప్రక్కకు తొలగిపోయి, ఒక ప్రాచీన రాజభవనముయొక్క శిథిలాలమధ్య నడచుచుండగ, ఒక రాయిని పరీక్షించుచున్న ఒకపల్లెవాడొకడు ఆ పధికునిదృష్టిని ఆకర్షించాడు. ఆ రాయి మామూలు రాళ్ళవలె లేదు. అందుకే ఆ పధికుడు ఐదు డాలర్లను, ఆ పల్లెవానికిచ్చి, ఆరాయిని ఆయన యొద్దనుండి కొని, తాను బస చేసిన స్థలమునకు వెళ్ళి దానిని పరీక్షించి చూచి అది ఒక విలువైన రాయని దానిని గుర్తించి, దానిని నిపుణత కలిగిన వర్తకుడొకనికి చూపగ, వాడు దానిని సీసర్ ఆగస్టస్ కిరీటముల్లోని ఒక విలువగల వజ్రముగా గుర్తించి దానిని 2,50,000 డాలర్ల విలువ కట్టాడు. దానియొక్క మెరుపు, అందం, విలువ అన్ని దానిని ఆవరించిన మురికిలో మరుగునపడిందిగాని, ఆ వజ్రంయొక్క విలువ మటుకు నశించిపోలేదు.

మానవుడుకూడ అంతే. ఒకప్పుడు దైవస్వరూపంకలిగి దేవుని పోలికగ సృజింపబడినవాడే. అయితే యీనాడు వానిచుట్టూ పాపపు మురికి దట్టంగా ఆవరించి ఆ దైవస్వరూపం, ఆ దైవగుణం మరుగున పడింది. మానవుని నిజ విలువను గుర్తించిన ఆ ప్రభు వానిని పాపబంధములనుండి విడిపించుటకు తన ప్రాణాన్నే బలిగ సమర్పించాడు. ఆ ప్రభు ఈ మాటలు పలుకుచున్నాడు. "ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? మనుష్యుడు తన ప్రాణానికి బదులుగ ఏమి ఈయగలడు."

పాపమలినమునుండి మిమ్ములను పరిశుభ్రపరచే క్రీస్తుప్రభువు గూర్చి ఈనాడే తెలుసుకొనండి.


—చదలవాడ చంద్రమతీదేవి.

| ఉచితం ! | ఉచితం ! |
|---|---|
| దైవస్వరూపుని దివ్యచరిత్ర, ఆయన కమనీయ బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు వ్రాయండి. పోస్టుఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము. | డా॥ ఎస్. జాన్ డేవిడ్; డి.డి.<br>ఫార్‌కార్నర్స్,<br>పోస్టుబాక్స్ నెం. 4<br>చిలకలూరిపేట<br>గుంటూరు జిల్లా. |

GOSPEL MESSAGE INSERTED BY FARCORNERS



# యోగవిద్య నేర్చుకోండి




త్నించి చివరికి ఆరోజు సాహసించి అంత మంది ముందు నన్ను పలకరించినప్పుడు మీ ముఖంలో ప్రతిఫలించిన ఆ వుద్వేగం, భావావేశం, ఆ స్ట్రగుల్, నేను పలుకుతానో లేదోననే భయసందేహాలు, చివరికి నేను చిరునవ్వుతో మామూలుగా మీరడిగిందానికి సమాధానం చెప్పినప్పుడు మీ ముఖంలో కనిపించిన ఆ 'రిలీఫ్'-ఇవన్నీ మీరంటే నాకో రకమైన జాలి కలిగేలా చేసినయ్. మీతో స్నేహం చేశాను. సినిమాలకి వచ్చాను. మీరు చెప్పే బరువైన సంగతులు-మీ ఫిలాసఫీ సైకాలజీ, మీ సాహిత్య పరిజ్ఞానం, మీ టాల్‌స్టాయ్, మీ డాస్టొవిస్కీ, మీ సార్త్రె ఎగ్జిస్టెన్షియలిజం, మీ జేమ్సు జాయిన్, మృణాల్ సేన్, మీ బెర్గ్‌మన్ మీ దేవీప్రసాద్, వీళ్ళందరి గొడవా మీరెంతో వుత్సాహంతో చెపుతూవుంటే ఓపిగ్గా విన్నాను, మీ కోసం, మిమ్మల్ని తృప్తిపరచాలని. అంతేగాని వీళ్ళగురించి తెలుసుకోవాలని కాదు. ఈ బరువైన విషయాలంటే నాకో రకమైన ఎలర్జీ. భరించలేను. జీవితాన్ని చాలా తేలిగ్గా తీసుకునే స్వభావం నాది.

ఒకరాత్రి మీ గదికొచ్చాము. ఆ రాత్రి గదిలో మీతో గడిపాను. మీరనే ఆ ఆరాధన, ప్రేమ-వీటికి పరాకాష్ట 'సెక్సు' అని నా నమ్మకం. ఇదంతా మీరంటే ప్రేమతోకాదు. జాలితో చేసింది. అలా అని మీకంటే అయిష్టమని కూడా చెప్పలేను. నామీద కోరికతో తపించే మీ దాహాన్ని తీర్చగలిగాననే భావన నాలోని 'ఈగో'ని ఒకరకంగా తృప్తిపరిచింది. అంతే. ఆ తరువాత మీరు నన్ను ప్రేమిస్తున్నానని అన్నారు. పెళ్ళిచేసుకుంటానన్నారు. ఈ పరిణామాన్ని నేనూహించలేదు. మీపట్ల నా ప్రవర్తన శృతిమించిందని అప్పుడు అర్థమైంది నాకు. వేదమూర్తిగారూ! నేను మిమ్మల్ని ప్రేమించలేదు. అసలింత వరకూ నేనా ఛాయలకే వెళ్ళలేదు. దయచేసి నామీద అటువంటి సెంటిమెంట్సు పెంచుకోకండి. నన్ను మర్చిపొండి. రేపట్నుంచి నాతో మాట్లాట్టానికి ప్రయత్నించకండి దయచేసి. ఆఫీసులో ఎప్పుడైనా ఇద్దరం ఎదురుపడటం సంభవించినప్పుడు ఒక చిరునవ్వుతో విష్‌చేసి వూరుకుందాం, చాలు. ఈ వుత్తరం చదువుతూ మీరెలా ఫీలవుతున్నారో తల్చుకుంటూ వుంటే నాకు షణ్ణి జాలేస్తూంది మీమీద.

-యామిని.

"యామినీ! రాక్షసీ!" అని అరవాలనిపించింది నాకు. రెండుగంటలు పర్మిషన్ పెట్టి టాక్సీలో స్టాఫ్ కాలేజీ హాస్టల్ చేరుకున్నాను. యామిని గదికి తాళం వేసివుంది. ఆ వుదయమే గది ఖాళీచేసి వెళ్ళిపోయిందని చెప్పాడు వార్డెన్.

"ఎక్కడికి?"

"ఏమో తెలీదు" అని ఇన్వెంటరీ లెక్కలు చూసుకోవటంతో మునిగిపోయాడు వార్డెన్.

జాలి ప్రాణాలు నిలబెడుతుందంటారు. ప్రాణాలు తీస్తుందని తెలీదు చాలామందికి.